ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 15.05.2024 సమయం: 13:10 గంటలు

ముఖ్యాంశాలు

1.వచ్చే ఖరీఫ్ పంట కాలానికి అవసరమయ్యే పత్తి విత్తనాలను ఈ నెలాఖరునాటికి అందుబాటులో ఉంచాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

2. రాష్ట్రంలోని వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల శాసనమండలి నియోజ కవర్గానికి జరగనున్న ఉప ఎన్నికలో 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

3. దామరచర్ల వద్ద నిర్మాణంలో ఉన్న యాదాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం రెండు 800 యూనిట్లలో యాక్సలరీ బాయిలర్లను నిన్న ప్రయోగాత్మకంగా పరీక్షించారు.

4. నైరుతి రుతుపవనాలు ఈ నెల 19న అండమాన్ నికోబార్ దీవులు , పరిసర ప్రాంతాలను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. వచ్చేవారం రోజుల్లో తెలంగాణలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## TUMMALA NAGESWARA RAO ON KHAREEF

ఖరీఫ్ కు రాష్ట్రంలో అవసర మయ్యే బొల్గార్డ్ II - పత్తి విత్తనాలను ఈ నెలాఖరునాటికి అందుబాటులో ఉంచాలని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో 60 లక్షల పైగా ఎకరాలలో పత్తి సాగవుతోందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనావేశారు. పత్తి విత్తనాలను నిర్ణీత ధర కంటే ఎక్కువకు విక్రయించే డీలర్లు , దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా ఆదేశించారు. ఈ ఉదయం ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడే ళ్ల క్రితం రాష్ట్రంలో 60 లక్షల

ఏకరాలుగా ఉండే పత్తి సాగు విస్తీర్ణం క్రమేపి తగ్గి గత ఏడాది 45 లక్షల ఎకరాలకు వచ్చిందని, అయితే ప్రపంచ మార్కెట్లో ప్రత్తికి పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ఈసారి విస్తీర్ణము పెరిగే అవకాశముందని మంత్రి పేర్కొన్నారు. అందుకు తగ్గట్టుగా ఈసారి 1.20 లక్షల BGII విత్తనాల ప్యాకెట్లను మార్కెట్లో అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. కాగా , కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వి త్తన ప్యాకెట్ ధర 864 రూపాయిల కంటే ఎక్కువ అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. **(MSL)**

## MLC ELECTIONS

వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల శాసనమండలి నియోజవర్గానికి జరగనున్న ఉప ఎన్నికలో 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 34 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో ఈ పట్టభద్రుల స్థానంలో 4 లక్షల 60 వేలకు పైగా ఓటర్లు ఉన్నారు. గతంలో ఎమ్మెల్సీగా ఎన్నికైన పల్లా రాజేశ్వర్ రెడ్డి .. జనగాం శాసనసభ్యునిగా ఎన్నికై పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ నుంచి నవీన్ కుమార్ , బీఆర్ఎస్ తరఫున రాకేష్ రెడ్డి , బీజేపీ అభ్యర్థిగా ప్రేమేందర్ రెడ్డి పోటీలో ఉన్నారు. మే 27న పోలింగ్ జరగనుండగా జూన్ 5న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.**(DESK)**

## REVANTH REDDY

రాష్ట్రంలో రైతు సంక్షేమ కార్పొరేషన్ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆయన నిన్న హైదరాబాద్ లో విలేఖరులతో పలు అంశాలపై మాట్లాడారు. రైతుల రుణాల మాఫీకి సంబంధించి త్వరలోనే ఎస్ఎల్‌బీసీ సమావేశాన్ని ఏర్పాటు చేసి రైతులకు ఎంత మేరకు రుణాలు ఉన్నాయన్నది అంచనా వేస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. రైతులు పండించే వరి , ఇతర పంటలను పౌరసరఫరాల సంస్థ ద్వారా గిట్టుబాటు ధర ఇచ్చి సేకరిస్తామని, వాటిని ఉత్పత్తుల కింద మార్చి రేషన్ షాపుల ద్వారా పేదలకు పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. రైతులు సన్న బియ్యం వడ్లు పండించేలా ప్రోత్సహిస్తామని.. సన్నవడ్లకు మద్దతు ధరపై 500 రూపాయలు బోనస్ ఇచ్చి సేకరిస్తామని

ఆయన చెప్పారు. రేషన్ కార్డుల మంజూరు అంశంపై ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు ఇవ్వటం అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. **(DESK)**

**POLING PERCENTAGE**

రాష్ట్రంలోని 17 లోక్ సభ నియోజక వర్గాలకు సోమవారం జరిగిన పోలింగ్ లో 65 శాతానికి పైగా పోలింగ్ జరిగిందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. రాష్ట్రంలోని 3 కోట్ల 32 లక్షల 32 వేల మంది ఓటర్లలో 65.01 శాతం మంది తమ ఓటు వేశారని... భువనగిరి పార్లమెంట్ స్థానానికి అత్యధికంగా 76.47 శాతం ఓటింగ్ నమోదైందని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో అత్యల్పంగా 46.08 శాతం , సికింద్రాబాద్‌లో 48.02 శాతం నమోదయ్యాయిందని అధికారులు తెలిపారు. ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మెదక్ , నల్గొండ, నిజామాబాద్, జహీరాబాద్‌లలో 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైందని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మెదక్ లోక్‌సభ పరిధిలోని నర్సాపూర్‌లో అత్యధికంగా 84.25 శాతం, హైదరాబాద్ పరిధిలోని మలక్‌పేటలో అత్యల్పంగా 42.76 శాతం ఓట్లు పోలయ్యాయి. ఓటర్ల పరంగా మేడ్చల్ నియోజకవర్గంలో అత్యధికంగా 3,85,149 మంది, భద్రాచలంలో అత్యల్పంగా 1,05,383 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.**( MSL)**

## PRABHUTVA WHIP

రైతుల వడ్లు కొనుగోలు విషయంలో ఉన్న లోపాలను రాష్ట్రపౌరసఫారాల మంత్రి ఉత్తమ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి, కొనుగోళ్లను వేగవంతంగా జరిగేలా చూస్తానని ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యుడు లక్ష్మణ్ కుమార్ చెప్పారు. ఆయన ఈ రోజు జగిత్యాల జిల్లా ధర్మపురిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... నియోజకవర్గంలో డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాల, రోళ్లవాగు ప్రాజెక్ట్, పర్తిపాక రిజర్వాయర్ ఏర్పాటు , గోదావరి నదిని శుభ్ర పరచడం వంటి పలు అభివృద్ధి పనుల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు .(
**PTC JGL)**

**WGL EVM STRONG ROOMS CP**

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఈవీ ఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ రోజు ఆయన ఎనుమాముల మార్కెట్‌లో ఈవీయంలను భద్రపర్చిన స్ట్రాంగ్స్ రూంలను పరిశీలించారు. భద్రత ఏర్పాట్ల సమాచారాన్ని సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. **(PTC WGL)**

**GENCO DAMANCHERLA**

నల్గొండ జిల్లా దామరచర్ల వద్ద నిర్మాణంలో ఉన్న యాదాద్రి థర్మల్ విద్యుత్తు ప్లాంట్ రెండు యూనిట్లలో యాక్సలరీ బాయిలర్లను తెలంగాణ జెన్‌కో అధికారులు నిన్న ప్రయోగాత్మకంగా నడిపారు. ఒక్కో యూనిట్‌లో 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి లక్ష్యంతో దామరచర్ల మండలం వీర్లపాలెం సమీపంలో 4 వేల మెగావాట్ల సామర్థ్యంతో 5 యూనిట్లను టీఎస్‌జెన్‌కో నిర్మిస్తోంది. 2015జూన్ 8న 30వేల కోట్ల వ్యయంతో నిర్మాణం ప్రారంభించిన ఈ ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు కేంద్రపర్యావరణశాఖ అనుమతి ఇచ్చింది. దీనిలో భాగంగా మొదటి విడతగా 800 మెగావాట్లను ఉత్పత్తి చేసే రెండు యూనిట్లతో 1 ,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆ తర్వాత రెండో విడతలో మరో 800 మెగావాట్ల సామర్థ్యం ఉన్న మూడు యూనిట్లతో 2,400 మెగా వాట్లు ఉత్పత్తి చేయనున్నారు. ప్రస్తుతం 70 శాతం పనులు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమంలో జెన్ కో సీఎండీ రిజ్వీ ఇతర అధికారులు పాల్గొన్నారు.**(PTC NLG)**

**KTR ON CONGRESS**

కాంగ్రెస్, బీజేపీ రాజకీయం చూస్తే ఢిల్లీలో కుస్తీ , గల్లీలో దో స్తీలా ఉందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు. ఆయన నిన్న సిరిసిల్లలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణలో ఆరు, ఏడు సీట్లలో

కాంగ్రెస్ బలహీనమైన డమ్మీ అభ్యర్థులను పెట్టి , బీజేపీని గెలిపించడానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కంటే రేవంత్ రెడ్డి ఎక్కువగా కష్టపడ్డారని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి , బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖ ర్ రావు రాష్ట్రంలో చేపట్టిన బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలను ఒక మలుపు తిప్పిందని తారక రామారావు పేర్కొన్నారు.**(PTC RJ SRCL )**

**IMD MANSOON**

నైరుతి రుతుపవనాలు ఈ నెల 19న అండమాన్ నికోబార్ దీవులు, పరిసర ప్రాంతాలను తాకే అవకాశం ఉందని భార త వాతావరణ శాఖ ప్రకటించింది. జూన్ ఒకటో తేదీ నాటికి అవి కేరళను తాకే అవకాశా ముందని.. జు లై 15 నాటికి దేశవ్యాప్తంగా విస్తరించే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రతి ఏటా జూన్ నుంచి సెప్టెంబర్ వరకు నైరుతి రుతుపవనా లు కొనసాగుతాయి. గత ఏ డాది జూన్ రెండోవారంలో నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా కేరళను తాకాయి. ఈ ఏడాది జూన్ ఒకటి నాటికే అంటే సాధారణ సమయానికే కేరళను తాకే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఇక రుతుపవనాల సీజన్‌లో వర్షపాతం సాధారణం కన్నా ఎక్కువగానే ఉంటుందని గత నెలలో భాతర వాతావరణ శాఖ వెల్లడించింది.**( DESK)**

**RAINS WEATHER**

రాగల వారం రోజుల్లో తెలంగాణలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పశ్చిమ విదర్భ దాని పరిసర ప్రాంతాలలో ఆవర్తనం ఏర్పడిందని కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో వివరించారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాలో వచ్చే వారం రోజుల పాటు అక్కడకక్కడ ఉరుములు మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కూడా కురుస్తాయని వెల్లడిం చారు. ఈ మేరకు ఇవాళ ఆదిలాబాద్ , ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ తో పాటు 15 జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు ,

ఉరుములు,  మెరుపులతో కూడిన జలల్లు కురిసే అవకాశం ఉందని      వాతావరణ శాఖ వెల్లడించింది.**(DESK)**

## CP GET NOTIFICATION

రాష్ట్రంలోని  పోస్ట్ గ్రాడ్యుయేషన్    కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే    ఉమ్మడి ప్రవేశ పరీక్ష సీపీగెట్ నోటిఫికేషన్ ఈ రోజు   విడుదల చేయనున్నట్టు   కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. ఈనెల  20 నుంచి రిజిస్ట్రేషన్లు  జరుగుతాయి.  ఈ ఏడాది సీపీగెట్ ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తుంది.**(DESK)**